నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | జూలై 30. 2024 | www.navatelangana.com

తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

- 5 తులాల బంగారం ,50 తులాల వెండి, 15 వేల రూపాయల నగదు చోరీ

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణం లో నీ అయోద్యనగర్ కాలనీ లో నివాసం ఉంటున్న ప్రవీణ్ రెడ్డి ఇంట్లో భారీ చోరీ చేశారు.ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి 5 తులాల బంగారం,50 తులాల వెండి,15 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకున్నది .సోమవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ,బాధితుడు ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దొంగలను తొందరలోనే పట్టుకుంటామన్నారు.

విద్యానగర్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణం విద్యానగర్ కాలానికి చెందిన రియల్ వ్యాపారులు హుస్నాబాద్ రాంరెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి లు దాదాపు రూ. 2లక్షల20వేలతో కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.స్థానిక సీఐ ఆదిరెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాలనిలోకి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చిన, చోరీలకు పాల్పడిన మరేదైనా నేరాలు జరిగిన అందుకు బాధ్యులైన వారిని ఇట్టే కనిపెట్ట వచ్చునని అన్నారు. విద్యానగర్ కాలానీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన రాంరెడ్డి,సూర్య ప్రకాష్ రెడ్డి లను ఆయన అభినందించారు. ఇలాగే మరికొందరు ముందుకొచ్చి ఇతర కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



నేడు 2వ విడత రుణమాఫీ కార్యక్రమం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రైతు పంట రుణమాఫీలో భాగంగా రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఈనెల 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర శాసన సభ నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,జిల్లా సహకార అధికారిణి,ఎల్.డి.ఎం.,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు,వ్యవసాయ శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి జిల్లాలో కలెక్టరేట్ సమావేశ మందిరం లో,మండలం లో వీసీ.యూనిట్ ఉన్న రైతు వేదికల్లో రెండవ విడవ రుణ మాఫీ కార్యక్రమం ఏర్పాట్ల పై సమీక్షించి సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇందులో భాగంగా లక్ష 50 వేల రూపాయల లోపు బ్యాంకు ఋణాలున్న రైతులకు రుణ మాఫీ అవుతుందని ఆమె తెలిపారు. హైద్రాబాద్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అందరూ మంత్రులు,ఎంపీలు , ఎమ్మెల్సీలు, ఎంఎల్ ఏ లు తదితరులు హాజరవుతాని అవుతారని తెలిపారు. అదే సమయంలో మహబూబ్ నగర్ జిల్లాలో కలెక్టరేట్ సమావేశ మందిరం లో,మండలం లలో మధ్యాహ్నం 12 గంటలకు రెండవ విడత రుణమాఫీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్,జిల్లా సహకార అధికారిణి పద్మ,ఎల్.డి.ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించాలి

- జిల్లా ఎస్పీ డి. జానకి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆపదలో ఉన్నవారు డయల్ 100 కాల్స్ చేస్తే పోలీసు అధికారులు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కవాతు మైదానం లో జిల్లాలోని బ్లుకోట్ పెట్రో కార్ల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోజు ఎన్ని బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలన్నారు.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే పోలీసు సిబ్బందికి అందరూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు, సిబ్బంది ఎవరైనా మంచిపని చేస్తే మంచి రివార్డ్ ఇస్తానని, ఒకవేళ తప్పుడు పనులు చేస్తే శాఖా పరమైన పనిష్మెంట్ ఇస్తానని అన్నారు. సిబ్బందికి సంబంధించి శాఖా పరమైన ఎలాంటి పనులైన తక్షణమే పరిష్కరిఇస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, నగేష్, కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యంత దయనీయమైన జీవితాలు గడుపుతున్నది పాఠశాల స్వీపర్లు

- టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ఖలీల్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు అత్యంత దయనీయమైన జీవితాలు గడుపుతున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ అన్నారు. సోమవారం టీఎఫ్‌టీయూ కార్యాలయంలో స్కూల్ స్వీపర్ల ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశం సంఘం అధ్యక్షులు జి గట్టన్న అధ్యక్షతన జరిగింది. టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ఖలీల్ పాల్గొని మొత్తం రాష్ట్రంలోనే అత్యంత దయనీయమైన జీవితం స్వీపర్లు గడుపుతున్నారని తెలిపారు.గత ఎనిమిది సంవత్సరాలుగా సుమారు 600 మంది స్వీపర్లు కేవలం 1623 రూపాయలకే పని చేశారని వారి ఏరియర్స్ ఒక్కొక్కరికి రూపాయలు 2,30000 చెల్లించాలి అని ఆయన కోరారు. పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేస్తూ విధుల నిర్వహణలో మరణించిన అనేకమంది స్వీపర్లకు న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. వారి కుటుంబ సభ్యులు సంవత్సరాల తరబడి వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. వారు పని చేసిన కాలం మొత్తానికి తక్షణ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 61 సంవత్సరాలు నిండిన వాళ్లను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా, నోటీసు ఇవ్వకుండా తొలగిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేసే వారికైనా కనీసం గ్రేట్యుటి,పిఎఫ్ లాంటి అమలవుతున్నాయని, పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు మాత్రం ఎలాంటి బెనిఫిట్ ఇవ్వకుండా తొలగించడం అమానవీయ చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం స్వీపర్లందరీని రెగ్యూలర్ చేయాలన్నారు. ఆ లోపు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు 15 తర్వాత రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.విజయ్ కుమార్ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోనే స్వీపర్ల సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత జిల్లాలోనే స్వీపర్లకు ఇంత అన్యాయం జరుగుతుంటే సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు ,ప్రజాప్రతినిధులు ఈ విషయంపై నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ముఖ్యమంత్రి స్వీపర్లకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు. అన్ని నియోజకవర్గాల స్వీపర్లు శాసనసభ్యులకు వినతిపత్రాలను ఇవ్వాలని పిలిపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలా గౌడ్, చంద్రాయుడు, ఆంజనేయులు, యాదగిరి, జయమ్మ, వివిధ మండలాల స్వీపర్ష్, తదితరులు పాల్గొన్నారు.



వడివడిగా కృష్ణమ్మ పరవళ్లు

- తెరుచుకున్న శ్రీశైలం ప్రాజెక్టు 3 గేట్లు
- సాగర్ కు పరవళ్ళు తొక్కుతున్న వరద
- గేట్లను ఎత్తి సాంకేతిక సమస్యలను పరిశీలిస్తున్న అధికారులు
- సాగర్ నిండితే ఆయకట్టు రైతులలో ఆనందోత్సవాలు



నారాయణపూర్ ఆల్మట్టి నుంచి వస్తున్న వరదలతో జూరాలను తాటి శ్రీశైలం రిజర్వాయర్ లోకి వడివడిగా కష్ణ పరవాలు తొక్కుతోంది. శ్రీశైలం నుండి మూడు గేట్ల ద్వారా నీటిని వదలడంతో సాగర్‌కు వరద జలాలు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం గేట్లు తెలుసుకోవడంతో సమీప ప్రాంతాల ప్రజలు ప్రాజెక్టు నీటిని చూసి అనందం వ్యక్తం చేశారు.పోలీసులు నీటిపారుదల శాఖ అధికారులు ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అతివేగంగా వాహనాలను నడపకుండా ప్రాజెక్టు సమీపానికి వెళ్లకుండా నివారిస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుండి 4,74,227 క్యూసెక్కులు వరద వస్తున్నది. దిగువకు 1, 63,689 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 3 గేట్ల ద్వారా 76,056 క్యూసెక్కులు కుడి ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా 63,133 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వస్తున్న వరదల ఆధారంగా మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు 215 టీఎంసీలకు సమానంగా చెప్పవచ్చు. 2023లో శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండలేరు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభంలోనే వరదలు వచ్చి 15 రోజులలోనే శ్రీశైలం నిండుకుండల తలపించడం చూపరులకు ఆనందం కలిగిస్తోంది. వరద ఉధృతి చూస్తుంటే మరికొన్ని గంటల్లోనే మరో నాలుగు గేట్లు తెరిచే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెప్పడం విశేషం.ప్రస్తుతం 878.9 0 అడుగులకు చేరుకున్నది. 179 టీఎంసీలు నిల్వ ఉన్నది. శ్రీశైలం వరద గేట్ల నుంచి బకెట్ పోర్షన్ లో పడి దాదాపు 200 అడుగుల వరకు మంచు రూపంలో పైకి ఎగసి మళ్లీ వందల మీటర్ల దూరంలో పొగ మంచు రూపంలో ముందుకు పడుతుంది.ఈ సుందర దశ్యాన్ని చూడటానికి రెండు కళ్ళు చాలవు. అల్లంత దూరాన ఎగిసిపడుతున్న నీటి దశ్యాలు ఇంద్రధనస్సు చూసి సెల్ఫీలు దిగుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. ఒక్కసారిగా గేట్లు నుండి కిందకు దూకిన వరద బకెట్ పోర్షణలో పడగానే హైడ్రాలిక్ జంప్ తీసుకుంటుంది. దాంతో బకెట్ పోర్షన్ నుండి ఒక్కసారిగా పైకెగిసిపోతుంది. కొన్ని వేల టన్నుల బరువుతో వచ్చే వరద బరువును నిర్వీర్యం చేయడానికి డ్యాం దిగువన బకెట్ పోర్షన్ నిర్మిస్తారు.ఎగువన ఆల్మట్టి నుండి జూరాలకు మూడు లక్షల 18 వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. జూరాల గేట్ల ద్వారా మూడు లక్షల ఎనిమిది వల 465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 46 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్తుకు 18264 నెట్టెంపాడుకు 750 బీమాకు 1300 కోయిల్ సాగర్ కు 315 ఎడమ కాల్వకు 820 క్యూసెక్కుల నీరు, కుడికాల్వకు 658 క్యూసెక్కుల నీరు జూరాల ద్వారా మొత్తం మూడు లక్షల 31, 520 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి పూర్తి సామర్థ్యం 1705 క్యూసెక్కులుగా 1691 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. 129.72 టీఎంసీల నీటి నిల్వ ఉండాలి. నారాయణ పూర్ రిజర్వాయర్లో ఒక వెయ్యి 615 క్యూసెక్కులు కాగా ప్రస్తుతం 1607 క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది. 37.64 టీఎంసీల సామర్థ్యం కలదు. తుంగభద్ర పూర్తి సామర్థ్యం 163 క్యూసెక్కులు తాజాగా 10 42 క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది.9.66 టీఎంసీల నీటి నిల్వ ఉంది. మరో రెండు రోజులు వరద ఇలాగే కొనసాగితే ఆల్మట్టి నారాయణపూర్ తుంగభద్ర జూరాల రిజ ర్వాయర్ల తో పాటు శ్రీశైలం నాగార్జునసాగర్ రిజర్వాయర్లు గేట్లు తెరుచు కొని వరితో పాటు మిట్ట పంటలకు సాగునీరు అంది అవకాశాలు ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..





ప్రజా సమస్యలపై ఉద్యమించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్టీ సభ్యులందరూ ప్రజా సమస్యలు తీసుకొని ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సభ్యులు ప్రజా సమస్యలను తీసుకొని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారపీటమెక్కిన తర్వాత పాత సీసాలో కొత్తనీరు మాదిరిగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు ఉధృతం చేస్తుందని, పాత మంత్రులే అదే శాఖలు వారే మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. మోడీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనరాదనే నిషేధాన్ని ఎత్తివేయడం ఆందోళనకర విషయం అన్నారు. ఫాసిస్టు సిద్ధాంతాలు కలిగిన మతవిద్వేశాలు సృష్టించే ఆర్ఎస్ఎస్ దాని భావజాలంలో పనిచేయడానికి ప్రభుత్వ ఉద్యోగులను అనుమతించడం సిగ్గుచేటు అన్నారు.లౌక్యతత్వం ప్రజాస్వామ్యాన్ని కూలు చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. మోడీ నాయకత్వం లోని ప్రభుత్వం బొటాబొటి మెజార్టీతో చంద్రబాబు, నితీష్ యొక్క దయాదాక్షిణ్యలతో అధికారంలో కొనసాగుతుందన్నారు.మోడీ అవలంబిస్తున్న నియంతృత్వ అ ప్రజాస్వామిక విధానాల వల్ల ఎలక్షన్ కమిషన్,ఇన్కమ్‌టాక్స్ ,కాగు, ఎన్ఐఏ,సీబీఐ తదితర రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకొని అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చారని. కేవలం ఎన్డీఏ చంద్రబాబు నితీష్ యొక్క ఎంపీలతో మోడీ ప్రధానిగా ఉన్నాడని తెలిపారు. నేడు ఇండియా కూటమి గట్టి ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ముందుకు తెస్తుందన్నారు.

ప్రతి విషయంలో ఇండియా కూటమి జోక్యం పెరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి గణనీయమైన విజయాలు సాధించిందన్నారు. మత ఉన్మాదం పెంచి తాళిబొట్ల నినాదంతో ప్రజల్లో వైశ్యమ్యం పెంచి ఓట్లు దండుకున్న చరిత్ర బీజేపీకి ఉంద న్నారు. అయినా ప్రజలు బిజెపిని చీ కొట్టిన సిగ్గు రావడం లేదన్నారు.పార్టీ సభ్యులు ప్రజా సంఘాలు ప్రజా సమస్యలు తీసుకొని ఉధృత పోరాటాలు నిర్వహి ంచాలని ఆయన పిలుపునిచ్చారు. అనం తరం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం, ప్రాజెక్టు పూర్తి కావడానికి నిధుల సమీకరణకు ప్రభుత్వంపై పోరాడాలన్నారు. ఉదండాపూర్, కరివేన ఎత్తిపోతల పథకాల నిర్వాసితుల సమస్యల సాధనకు ఉద్యమిం చాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, మాట్లాడుతూ క్రియాశీలకంగా ప్రజా సమస్యలపై సర్వే చేసి వాటి పరిష్కారం కోసం పోరాడాలన్నారు. స్థానిక సమస్యలను అధ్యయనం చేసి రైతు రుణమాఫీ మహిళా సమస్యల పైన విద్యా, వైద్య సమస్యలపై పోరాడాలన్నారు.ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,చంద్రకాంత్,పద్మ,రాజ్‌కుమార్ ,మోహన్ జగన్,దీప్లానాయక్, సత్తయ్య, మాణిక్యంరాజు, గౌసియాబేగం,హనుమంతు ,ప్రశాంత్, భరత్, ఈశ్వర్, నందు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. ఎల్. మూర్తి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు ఎస్ఎఫ్ఐ విద్యావిజ్ఞానికి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్ర మానికి హాజరైయ్యారు. ఈ క్లాసులు విజయవంతంగా కొనసాగాయని ,చివరి రోజుఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం మహబూబ్‌నగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి పాల్గొనీ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు దాదాపుగా 6 సంవత్సరాల కాలం పాటు 8 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ బకాయిలో ఉన్నాయని తెలిపారు. చాలామంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌పై ఆధారపడి చదువుతున్నారని గుర్తుచేశారు. మహబూబ్ నగర్ కి రావాల్సిన 1100 కోట్ల రూపా యలు తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పాల మూరు యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించాలని వారు అన్నారు. మహ బూబ్ నగర్ జిల్లా వలసల జిల్లా వెనుకబడ్డ జిల్లా పేరు ఉన్నప్పటికీ చాలామంది విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,విద్యార్థులు చదువు కోడానికి బయటికి వస్తున్నారని అన్నారు. వాళ్లకు స్కాలర్‌షిప్ ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మొన్న స్కాలర్‌షిప్ విడుదల చేస్తామని చెప్పారని తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని వారు అన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహి స్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, ఈశ్వర్, రాధిక ,శ్రీనాథ్, సాయి,మధు ,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంతం

- నియోజకవర్గ నిరుపేదల శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- దాదాపు 2500 మందికి కంటి పరీక్షలు
- 150 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి...
- 1600మందికి పైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ...



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదల పాలిట పెన్నిధి ఆత్మ బాంధవుడు.. సామాజిక సేవ దృక్పథం కలిగిన మానవతావాది అన్నిటికి మించి సొంత డబ్బులు నీళ్లలా ఖర్చు చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకుంటున్న తీరుచూస్తే పాత తరం నాయకులు మనకు గుర్తుకు వస్తారు. సర్పంచ్ వంటి చిన్నచిన్న పదవులలో ఉండి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న నేటి సమాజంలో సొంత డబ్బులు ఖర్చు చేసి విద్య వైద్యం సంక్షేమం ఉపాధి వంటి పథకాలకు ఊతమిచ్చే సంఘసంస్కర్త సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తీరును చూస్తుంటే మనకు గొప్ప రాజకీయ నాయకులు గుర్తుకు వస్తారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం అమెరికా గ్రీన్ కార్డు వదిలి సొంత దేశానికి వచ్చి పుట్టిన ప్రాంత ప్రజల కోసం ఎన్నో వినూత్న పథకాలు చేసి ప్రజల ఆదరాభిమానాలు చూర కొంటున్నారు. పది రోజులుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి చికిత్స వారి ద్వారా పేదలకు కంటి శుక్లాలు తొలగింపు ఉచిత ఆపరేషన్ల వంటి కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. సోమవారం చివరిరోజు ఆయన చేసిన ఈ వినూత్న కార్యక్రమం పట్ల కల్వకుర్తి అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, హైదరాబాద్ నల్లగొండ జిల్లా ప్రజలు సైతం వచ్చి చికిత్స చేయించుకుంటున్నారంటే ఆయన చేస్తున్న సేవల పట్ల ఎంత ప్రజాదరణ ఉందో మనకు తెలుస్తుంది.

ఉచిత చికిత్స ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభ

...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈనెల 19వ తేదీన ప్రారంభమైయ్యి 11 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిందన్నారు. ఈ ఉచిత కంటి శిబిరంలోదాదాపు 2500 పైగా పరీక్షలు నిర్వహించామన్నారు.దాదాపు 165 మంది కంటి శుక్లాల పేషెంట్లకు ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో150 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామని తెలిపారు.మిగతా 15 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్ కి గైర్హాజరయ్యారని, దాదాపు 1600 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని అన్నారు.వీరిలో 260 రెండు వందల అరవై మందిని శంకర నేత్రాలయ చెన్నై బేస్ హాస్పిటల్ కి ప్రిఫర్ చేశామని తెలిపారు. నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా ఇంకా పెద్ద ఎత్తున కొనసా గుతాయని తెలిపారు.ఈసందర్భంగా సర్జరీల అనంతరం పేషెంట్లు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవను ఎప్పటికీ గుర్తించుకుంటామన్నారు. నియోజకవర్గ పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉంటూ,ఇంత మంది వృద్ధులకు వికలాంగులకు కూడా విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి,మల్లయ్య,రమేష్‌నాయక్,కొండల్,యూసఫ్,కొండల్‌రెడ్డి, హుస్సన్, గణేష్, మల్లేష్, శేఖర్,శ్రీపతి,లాలు ,శ్రీను,శ్రీను,మహేష్, కళ్యాణ్, భాస్కర్,మల్లేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | జూలై 30, 2024 | www.navatelangana.com

రుణమాఫీ ఒకే దఫాలో చేయాలి



నవతెలంగాణ- ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ ఒకే దఫాలో చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాబర్ట్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ విడతల వారీగా కాకుండా ఒకేసారి చేయాలన్నారు. ఇదివరకు లక్ష రూపాయల లోపు రైతులకు విడుదల చేసిన నిధులు బ్యాంకర్లు సకాలంలో చెల్లించడం లేదన్నారు. రైతులను బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం విడతలవారీగా కాకుండా ఒకేసారి రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలకృష్ణ, రాములు, శ్రీనివాసులు, మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కొడిపీర్ల ఉత్సవాలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రాజా వీధిలో కొలువుదీరిన కొడి పీర్ల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. సోమవారం కోటవీధిలోని మసీదులో కొలు వుదీరిన మౌలాలి, ఇమామే జలాలి, ఖాసీం, హసన్ ఆలం పీర్లకు గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో స్థానికులు, భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన నిర్వహించిన వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు బొడ్డెమ్మలు వేయగా యువకులు అలాయ్ బలాయ్ ఆడి భక్తిని చాటుకున్నారు.

వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



యువకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

ఉన్నత చదువులు చదివి ప్రయోగాత్మక ఆలోచించే యువత నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. చీడపీడల నివారణ కోసం పంటలకు రసాయన ఎరువులు పిచికారి చేసే సమయంలో రైతుల రక్షణ కోసం ప్రత్యేక వస్త్రం తయారు చేసిన యువకులు వేముల ప్రవీణ్, ఓంప్రకాష్ సోమవారం ఎమ్మెల్యే మెఘారెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాము తయారు చేసిన వస్త్రాన్ని ప్రైవేట్ కంపెనీ ద్వారా తయారు చేస్తున్నామని అందుకు మీ సహకారం కావాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలపై మీలాంటి యువత దృష్టి సారించి ఆధునిక పద్ధతులతో వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి చేయాలని అందుకు తన సహకారం ఉంటుందన్నారు. ఈసందర్భంగా రక్షణ వస్త్రాన్ని తయారుచేసిన యువకులను ఎమ్మెల్యే అభినందించారు.

బకాయి డీఏలను విడుదల చేయాలి

• టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు




సమావేశంలో మాట్లాడుతున్న రవిప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు పడ్డ నాలుగు డిఏ లను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలోని టీఎన్జీవో భవనంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పారిశుధ్య కార్మికులను వెంటనే నియామించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు పదోన్నతులకు, బదిలీలకు నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పదోన్నతులు, బదిలీలు చేపట్టడం అభినందనీయమన్నారు. జిల్లాలో టీఎస్ యూటీఎఫ్ ఉద్యమ వ్యాప్తికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు ఎండీ.హామీద్, టీఎస్ యూటీఎఫ్ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ హనుమంతు, రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామన్ గౌడ్, కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, అరుణ, అనసూయ , తిమ్మప్ప, చిరంజీవి, లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, జి. మురళి, పి.శ్రీనువాసులు, భగవంతు, ఎ.వెంకటేష్, యం. కృష్ణయ్య, డి. రాము, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత



నవతెలంగాణ-పెబ్బేరు

పేద కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చేయూతనందిస్తున్నారని వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెబ్బేరు మున్సి పాలిటీలోని 6వ వార్డు చెలిమిళ్లకు చెందిన గోనెల అలివేల సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. ఈ విషయాన్ని వార్డు ఇన్‌చార్జి దూపం సర్వేష్ శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ఆదేశం మేరకు ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ రాజ గౌడ్, శ్రీరాములు, రాములు, బుల్లెట్ రాములు, భోగిని శివన్న, ట్రాక్టర్ అంజి, టీ మాసన్న, బొట్టు రాజు, బోరెల్లి కృష్ణ, జి.పరశురాం, గడ్డమీది పరశురాం, గోనెల రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి-కేసు నమోదు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన ఆలకుంట ఆంజనేయులుపై అదే గ్రామానికి చెందిన తిరుపాల్ దాడి చేసిన ఘటనపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఊరుకొండకు చెందిన తిరుపాల్ దగ్గర పనిచేసే వ్యక్తి మరో వ్యక్తి దగ్గరకు పనికి వెళ్లడంతో ఆదివారం రాత్రి ఉరుకొండలోని మటన్ దుకాణం వద్ద మాట్లాడుకుంటుండగా మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. దీంతో పక్కనే ఉన్న ఆంజనేయులు గొడవ పడొద్దని ఇద్దరికీ సర్దిచెబుతుండగా తిరుపాల్ ఆంజనేయులను దుర్భాషలాడుతూ తూకం వేసే బాటుతో తలపై గట్టిగా కొట్టాడు. దీంతో ఆంజనేయులుకు తీవ్ర రక్తస్రావమై పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని బాధితుడిని చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు.

బీజేపీ భావజాలాన్ని ఓడించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

నవతెలంగాణ- వనపర్తి

బీజేపీపై రాజకీయ, ఆర్థిక విమర్శలతో ఆగిపోతే కుదరదని, దాని భావజాలాన్ని ఓడించేందుకు కృషి జరగాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతోన్మాదం, మూఢనమ్మకాలు పెరిగి పోతున్నాయని దానికి బీజేపీ ప్రతినిధిగా ఉందన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు బీజేపీ అధికారాన్ని ఒక సాధనంగా ఉపయోగించు కుంటుందన్నారు. హిందుత్వమంటే హిందూత్వ సిద్ధాతా న్ని రక్షించటమని కొందరు పొరపడుతున్నారన్నారు. హిం దూత్వ సిద్ధాంతం అంటే సనాతన ధర్మాన్ని రక్షించటమని మనువాదమే సనాతన ధర్మమన్నారు. మనుస్మృతి చట్టాల ప్రకారం పురుషాధిక్యత ఒక ధర్మమని గుర్తు చేశారు. స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు, ఆధిపత్య భావాజాలం గు రించి మాట్లాడటమంటే చట్టాన్ని ధిక్కరించటమేనన్నారు. రిజర్వేషన్లు ఎత్తి వేసేందుకు అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన రాజ్యాంగం ఆటంకంగా ఉందనే మొన్నటి ఎన్నికల్లో బీజేపీ 370 సీట్ల లక్ష్యంగా ప్రచారం సాగించిందన్నారు. రాజ్యాంగాన్ని తొలగిస్తే..దేశం దేశంగా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రమాదాన్ని 20ఏండ్ల నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. అయినా అది రోజు రోజుకు బలపడుతోందన్నారు. దీనికి కారణమేంటో విశ్లేషించాలన్నారు. బీజేపీ అవలంభిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాలపై మాత్రమే విమర్శలు చేస్తే సరిపోదని దాని భావాజాలాన్ని ఓడించాలని పిలుపు నిచ్చారు. సాంస్కృతిక, సామాజిక, విద్యా రంగాల్లో కృషి పెరగాలన్నారు. ప్రత్యామ్నాయ భావాజాలంతో పని చేయాలని సూచించారు. నేడు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనుస్మృతి ఆధారంగా మూఢ నమ్మకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వైనాన్ని నైపుణ్యంతో, వాస్తవాల ఆధారంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.



సమావేశంలో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులు



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, మేకల ఆంజనే యులు, పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, నాగిరెడ్డి, జిల్లా నాయకురాలు ఉమా, పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలి

• చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-అమరచింత

చెరుకు పంట సాగు చేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అమరచింతలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13 ఏళ్ల కిందట 16,900 ఎకరాలలోల్లో రైతులు చెరుకు పం ట సాగు చేసేవారన్నారు. కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం రైతులపై వివక్ష చూపడంతో వారు చెరుకు సాగు చేసేందుకు ముందుకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు పంటకు గిట్టుబాటు ధర చెల్లించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చెరుకు పంటకు తప్పుడు రికవరీ విధానం ప్రవేశపెట్టడం ద్వారా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లుగా చెరుకు పండించే రైతులకు సబ్సిడీ ఎరువులు, డ్రిప్పు పరికరాలను పూర్తిగా రద్దు చేసిందన్నారు. దీంతో పంట సాగుకు మొత్తం పెట్టుబడి రైతులే పెట్టుకోవడంతో వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం చెరుకు రైతులకు సబ్సిడీ ఎరువులు, డ్రిప్ పరి కరాలను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. చెరుకు టన్నుకు రూ.1000 బోనస్ చెల్లించడంతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటే శ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు మహేంద్రచారి, వెంకట్రామిరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

• పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై, పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-పెబ్బేరు

కొత్తగా వచ్చిన చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తోమాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు, యువకులు క్షణికావేశంతో చిన్నచిన్న తగాదాలకు పోకుండా గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామం జాతీయ రహదారిపై ఉన్నందున గ్రామస్తులు జాగ్రత్తగా రాక పోకలు సాగించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలపై వెళ్లే యువకులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. అనంతరం పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలపై ఎలా ఉండాలి, సెల్ ఫోన్ల వాడకం, వాట్సాప్ ద్వారా అవగాహన లేకుండా చాటింగ్, మెసేజ్ పెట్టడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసులుగౌడ్, పోలీస్ సిబ్బంది, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, గ్రామ యు వకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్‌పై మహిళలకు అవగాహన

నవతెలంగాణ-అమరచింత

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు వద్ద షీ టీం ఆధ్వర్యంలో సోమవారం సందర్శకులకు ఈవ్ టీజిం గ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఎస్పీ గిరిధర్‌రావు ఆదేశానుసారం ఈవ్ టీజింగ్‌పై మహిళలకు అవగాహన సదస్సుల నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, విద్యార్థినులను పోకిరీలు ఈవ్ టీ జింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. షీ టీం సభ్యులు అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తుందన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసు కొని ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చే మహిళల పట్ల పోకిరీలు వెకిలి చేష్టలు, అసభ్యకరంగా ప్రవర్తిస్తే తక్షణమే షీ టీం నెంబర్ 6303923211, డయల్ 100 , సైబర్ క్రైమ్ 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాములు, కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ 3వ వార్డుకు చెం దిన యాపార్ల బాలమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతురాలి దహన సంస్కారాల కోసం రూ. 5వేలు అందజేసినట్లు కాంగ్రెస్ నాయకుడు సత్య నారా యణరెడ్డి తెలిపారు.

ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యానారాయణ రెడ్డి, నరసింహ గౌడ్, గోనెల ఎల్లయ్య, వైనమోని రాములు, చింతకాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జూలై 30, 2024 | www.navatelangana.com

జిల్లా ఆస్పత్రిని ఎమ్మెల్సీ పరిశీలన

నవతెలంగాణ - కందనూలు



నాగర్ కర్నూల్ స్థానిక జిల్లా ఆస్పత్రిలో నీటి సదుపాయం సరిగ్గా లేనందు వలన ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, ఈ విషయం నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ కుచు కుల్ల దామోదర్ రెడ్డి దృష్టికి వచ్చింది, దానితో ఆయన వెంటనే స్పందించి అక్కడి ఆసుపత్రిలో కొత్త బోర్ వేయించారు. పైప్ లైన్ కనెక్షన్ పనులను సోమ వారం పరిశీలించారు. ఎమ్మెల్సీ కొత్త బోర్ వేయించడం పట్ల రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, కోట్ర బలరాముడు, హరిబాబు , ఉజ్వల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ డిగ్రీలో ప్రవేశాలు

నవతెలంగాణ-బల్మూరు



అంబేద్కర్ యూనివర్సిటీ ఎస్‌యుఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ డిగ్రీ కోర్సులలో 2024 - 25 సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం అయినట్లు దూరవిద్య ద్వారా చదువుకోవాలనుకునే విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బిఏ బీకాం బీఎస్సీ, కోర్సులలో 2024- 25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు కోఆర్డినేటర్ పరిగి రవి తెలిపారు. బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ లో సైన్స్, మ్యాథ్స్ గ్రూపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి తరువాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు కూడా అర్హులేనని, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్ మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్య విద్యా అర్హత కలిగిన వారు అర్హులు అని ఆయా కోర్సులో చేరడానికి విద్యార్హతలు ఫీజు కోర్సులు తదితర వివరాలకు వెబ్ సైట్ (www.braouonline. in.www.braou.ac.in)లో పొందవచ్చు అనివెల్లడించారు.ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజును చెల్లించాలని.. అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేకపోయిన వారు కూడా ఆగస్టు 18 లోపు ట్యూషన్ ఫీజు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం మొబైల్ నెంబర్ 7382929743 ను సంప్రదించవచ్చని సూచించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేదీ ఆగస్టు 18 అని విద్యార్థులు గమనించాలని తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆర్థిక సాయం..

నవ తెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సూర్యలత కాటన్ మిల్ పీఓ రామంజుల రెడ్డి సోమవారం సొంతంగా 8వేల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వహిదొద్దిన్ అషు, చింతల మనోహర్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు.. తమ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు తన వంతు ఆర్థిక సాయం అందించిన సూర్యలత కాటన్ మిల్ పీఓ రామంజుల రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించాలి

- ఉమ్మడిజిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి



ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆగస్టు 6వ తేదీన చలో ఢిల్లీ. ఢిల్లీలోని జంతర్ మంతర్ లో వంగపల్లి శీను దీక్ష చేయడం జరుగుతుందని. కరపత్రాలను మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మాట ఇవ్వడమే కానీ అమలు చేయడం లేదని, ప్రభుత్వాలు మారుతున్నాయి ఎస్సీ వర్గీకరణలు చేయడం లేదని వాటికి చత్రబద్ధత కల్పించడం లేదని, ఎన్నికల్లో వారి గెలుపు కోసం మాట ఇవ్వడం తర్వాత మర్చిపోవడం పరిపాటి అయిందని ఆయన దూయపడ్డారు. బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ చేయడంలో విఫలం చెందిందని అందుకోసమే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకపోతే ఆగస్టు 6వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి ఢిల్లీలోని జంతర్ మంతర్ లో వంగపల్లి శ్రీను ఆధ్వర్యంలో దీక్ష చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వీరబాబు ,చంద్రబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య, మండల అధ్యక్షుడు పుట్టపావు కురుమూర్తి, బి మధు , రాము, సర్వర్ జంపయ్య ,పరమేష్ ,వీలందర్ పాల్గొన్నారు.

ఘనంగా బిటీఏ ఆవిర్భావ దినోత్సవం

- జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్

నవతెలంగాణ- అచ్చంపేట



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ అన్నారు. సోమవారం అచ్చంపేటలో (బిటీఏ) బహుజన ఉపా ధ్యాయ సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడారు సంఘం ఆవశ్యకత, నేపథ్యాన్ని వివరిస్తూ.. బుద్ధుడు, పూలే, అంబేద్కర్ మహనీయుల స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, మూఢనమ్మకాల నుంచి సమాజాన్ని చైతన్యం చేయడానికి సంఘాన్ని 2001న ఏర్పాటు చేశామన్నారు. దానికి అనుగుణంగా ఉపాధ్యాయులం అందరం అంకితభావంతో పని చేద్దామని తెలియజేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు సరిపడా లేని దగ్గర విద్యా వాలంటీర్లను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 5 డీఏ లు విడుదల చేయాలని, పీఆర్సీ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారుమోళ్ళ రవిందర్, వివిధ మండలాల నాయకులు యం. శ్రీనివాసులు, బి.భూపతి కుమార్, యం. రంజిత్ కుమార్, కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు ఎదురవుతున్న ఆర్టీసీ సమస్యల గురించి డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని మధ్యాహ్నం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 9959 226288 ఈ యొక్క ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోండి

కందనూలు : తెలంగాణా సార్వత్రిక విద్యాపీఠం ఓపెనస్కూల్స్ (టాస్) ద్వారా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆగస్టు 8 నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్ సోమువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోటిఫికేషన ప్రకారం 10వ తరగతిలో చేరే విద్యార్థులు 14 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఇంటర్మీడియట్‌లో చేరే విద్యార్థులు పదో తరగతి పాస్ అయి 15 సంవత్సరాలు నిండినవారై ఉండాలన్నారు. ఓపెన స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఆగస్టు 8వ తేదీ నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే రూ.200 అపరాధ రుసుంతో అక్టోబరు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

జూలై 30న రైతు రుణమాఫీ రెండో విడత విడుదల :కలెక్టర్

నవతెలంగాణ -కందనూలు



రైతు రుణమాఫీ రెండో విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజాప్రతినిధుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్నరుణాలను మాఫీ చేస్తామని అన్నారు.రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామాలల్లో అధికారులు పర్యటించాలి : సీపీఐ(ఎం)



కందనూలు : పేరుకు మాత్రమే స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు ఉన్నారని ఏ ఒక్క గ్రామాన్ని కూడా అధికారులు పర్యటించడం లేదని కనీస సమస్యలు కూడా పరిష్కరించడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) బృందం మంతటి గ్రామంలో ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలల్లో సర్పంచ్ లు లేక గ్రామాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఎవరు కూడా గ్రామాలకి వెళ్లడం లేదని అన్నారు వర్షాకాలం కావడంతో గ్రామాలల్లో అంటూ వ్యాధులు విస్తరిస్తున్నాయన్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ లాంటిది కూడా రోడ్లపై చల్లడం లేదని అన్నారు గ్రామంలో విద్యుత్తు మంచినీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక పాత ఇండ్లు ఉన్నాయని అవి ఎప్పుడు కూలిపోయే పరిస్థితి ఉందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారిని గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మండల కార్యదర్శి అశోక్ ,గ్రామ మాజీ ఉపసర్పంచ్,నాయకులు తిరుపతయ్య వెంకటయ్య ,బాలరాజు ,నరసింహ, పాల్గొన్నారు

పెంట్లవెల్లి : మండలంలోని మల్లేశ్వరం ఏంగంపల్లి తండా లో సోమవారం సీపీఐ(ఎం) నాయకులు పర్యటించి గ్రామంలోని పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ పక్కనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్న పాలకుల నిర్లక్ష్యం వలన రైతుల పంట పొలాలకు సాగునీరు లేక బీడు భూములుగా మారుతున్నాయన్నారు. ఇప్పటికైనా పాలకుల స్పందించి మల్లేశ్వరం ఎత్తిపోతుల పథకాన్ని వాడుకలోకి తేవాలని, ఎత్తిపోతుల వాడుకలోకి రావడం వలన దాదాపుగా వందల ఎకరాలకు సాగునీరు అందుతుందని వారన్నారు. ఏంగం పల్లి తండాలో 1986 సంవత్సరంలో సర్వేనెంబర్ 301లో ఇళ్ల స్థలాల కోసం ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందని నేటికీ ఆ భూమిని నిరుపేదలకు పంచలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచాలకట్ట సబ్ స్టేషన్ నుండి ఏంగంపల్లి మల్లేశ్వరం గ్రామాలకు కరెంటు స్తంభాలను వేసి లైన్ చేసి వదిలేసారని తక్షణమే సబ్ స్టేషన్ పనులను పూర్తి చేసి కరెంటు సరఫరా చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్ హనుమంతు, గ్రామ ప్రజలు వెంకటయ్య, అల్లబ్రీ, కుర్మయ్య, దేవమ్మ, లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





కోడేరు : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం కోడేరు మండల పరిధిలోని రాజాపూర్‌లో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పర్యటించింది. ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. చెన్నకేశవ స్వామి ఆలయం ముందున్న బోరు మోటర్ చెడిపోయి రెండు నెలలుగా కావస్తున్న అధికారులు మరమ్మతులు చేయించలేదన్నారు. ఉన్నత పాఠశాల పక్కనుండి వెళ్లే షాగాపూర్ రోడ్డు, గొల్ల గజ్జల రాముడు ఇంటి నుండి బొల్లెద్దుల బాలయ్య ఇంటి వరకు, కుమ్మరి గేరి నుండి స్మశాన వాటిక వరకు, అలాగే సవరమ్మ గుడి వరకు, రాజాపూర్ రోడ్డు ,రేకులపల్లి వైపు వెళ్లే రోడ్డుకు డ్రైనేజీ తో పాటు సీసీ రోడ్లు నిర్మించాలని గ్రామస్తులు తెలిపారు. ఈ అధ్యయన యాత్రలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శ పి. నరసింహ, మండల కమిటీ సభ్యుడు గ్రామ కార్యదర్శి ఎండి మాలిక్, వెంకటమ్మ, సీనియర్ నాయకులు బుచ్చన్న, కురుమయ్య, నాగేంద్రం, రాజు, చింతంఆంజనేయులు, భగవంతు, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

నవతెలంగాణ- అచ్చంపేట



అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సోమవారం అంతర్జాతీయ పుల్ల దినోత్సవం అధికారులు ఘనంగా నిర్వహించారు.అంతర్జాతీయ పులుల దినోత్సవంలో భాగంగా ఈఈసీ మన్ననూర్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హైటికోస్, ఐసిఐసిఐ ఫౌండేషన్, అపోలో టోటల్ హెల్త్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, ది ప్రోస్పెరిటీ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ది స్విచెకో సస్టైనబిలిటీ, ఎలిమా, యునైటెడ్ వే, సంస్థల సేవలను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ప్రశంసించారు. కెమెరా ట్రాప్‌లు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటు, పులుల సంరక్షణ కోసం గ్రామాల తరలింపు, అనేక ఇతర ముఖ్యమైన అంశాలతో సహా పులుల రక్షణ, సంరక్షణలో వారి భాగస్వామ్యం కోసం మరింత అవకాశాలను ప్రదర్శించారు. మన్ననూర్‌లోని బాలుర ఆశ్రమ హాస్టల్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి ఫ్రంట్‌లైన్ సిబ్బంది టైగర్ ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. అడవి గురించి పుల్ల సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులకు కొండలపై ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రతాప్ రుద్ర కోట వద్దకు తీసుకెళ్లి అక్కడ వృక్ష, జంతుజాలం గురించి వివరించారు. స్థానిక చెంచులు అయిన నేచర్ గైడ్స్ వారికి పక్షుల వీక్షణ సెషన్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని నసీర్ బాయ్స్‌కు చెందిన పాఠశాల విద్యార్థులు ఈఈసీ మన్ననూర్‌ను సందర్శించి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని జంగిల్స్‌పై వీడియోలను ప్రదర్శించారు. అనంతరం పులుల ప్రాముఖ్యత, ప్రకృతి పరిరక్షణలో వాటి పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సుశాంత్ బోబడే ఐఎఫ్ఎస్ ట్రైనీ, అమ్రాబాద్ డివిజన్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య టెక్నో హైస్కూల్‌లో బోనాల సంబరాలు



నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని చైతన్య టెక్నో హైస్కూల్లో సోమవారం బోనాలు సంబరాలు నిర్వహించారు. గ్రామీణ దేవతల సాంప్రదాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగా హన కల్పించారు.బోనాల సాంప్ర దాయం బోనం కుండా తయారీ గురించి విద్యార్థులకు వివరించారు. డప్పులతో చప్పుడులతో ఈ డబ్బులతో పోతురాజు పాటలతో మంగళ హారతులతో ఊరేగింపుగా గుడికి వెళతారని వివరిం చారు.ఈ పండుగ ఆషాడ మాసం మొదటి ఆదివారం ప్రారంభం అవుతుందని కార్యక్రమం లో శ్రీ చైతన్య డైరెక్టర్ శ్రీవిద్యా ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌విరాజు, డీన్ తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం, ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఆర్‌ఎంపీ డాక్టర్లు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ గా పనిచేస్తున్న ఎండి షాకీర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల ఆర్ఎంపి డాక్టర్లు సోమవారం చేన్నపరావు పల్లి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి తమ వంతు సహాయంగా మృతుడు షాకీర్ కుటుంబానికి పెద్దకొత్తపల్లి మండల ఆర్ ఎం పి డాక్టర్స్ సంఘం ఆధ్వర్యంలో 50000/రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న తమకు ఆర్థిక సాయం అందజేసిన మండల ఆర్ఎంపీ డాక్టర్లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు డాక్టర్ జె కురుమూర్తి,తో పాటు మండల ఆర్ఎంపీ డాక్టర్లు డాక్టర్ కృష్ణారెడ్డి, భూపాల్ నాయక్, ఎండి షఫీ, విష్ణు ప్రతాపరెడ్డి, పాండు ,సలేశ్వరం, శివ, శంకర్, వెంకట్ ,సాయి, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.



నల్ల బెల్లం పట్టివేత

- 4500 కిలోల నల్ల బెల్లం, 250 కేజీల పటిక పట్టివేత.
- మొత్తం రూ. 15 లక్షల విలువైన వాహనం, సామాగ్రి స్వాధీనం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ప్రభుత్వ ఆదేశాలతో ఎక్సైజ్‌శాఖ నాటుసారాను ఆగస్టు 31 నాటికి నిర్మూలించాలనే లక్ష్యంతో విస్తృతంగా దాడులు చేస్తుంది.నాటుసారా తయారీని ప్రోత్సహించి లబ్ది లబ్దిపొందాలని, పల్లెలకు నాటుసారా తయారీకి వినియోగించే నల్ల బెల్లం సరఫరాచేసే ఇద్దరూ వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తులు చాలా కాలంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి, అచ్చంపేట ప్రాంతాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పట్టికను పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తూ ఉన్నారు. మహబూబ్ నగర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పక్కాగా అందుకున్న సమాచారం మేరకు సోమవారం ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారుకుంట దగ్గర రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా అందులో ఉన్న 150 బ్యాగుల బెల్లం, ఒక బ్యాగులో 30 కేజీలు మొత్తం 4500 కేజీల బెల్లాన్ని, 250 కేజీల పట్టికను, 5 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. ఇట్టి బెల్లాన్ని సరఫరా చేస్తున్న అచ్చంపేట మున్సిపాలిటీ కి చెందిన ఏం.సతీష్ ను, అచ్చంపేట మండలం లోని లింగోటము తండా కు చెందిన కాట్రవత్ ప్రేమ్ చందును అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు వాహనం, బెల్లం, అలం విలువ రూ. 15 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లాన్ని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సీఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శారద, ఎస్సై సృజన్ రావు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ మెంట్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టేంట్ కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి అభినందించారు.

గర్ల్స్ ఎస్ఎంఎస్ హాస్టల్ కు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించండి

- బాయ్స్ ఎస్ఎంఎస్ హాస్టల్లో సొంత భవనం ఏర్పాటు చేయండి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఎస్ బాయ్స్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కేవీపిఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడానికి కేవీపీఎస్ హాస్టల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న .మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల మీద చిన్నచూపు చూస్తుందన్నారు. విద్యార్థులు అందరూ ఆరు నెలల నుండి ప్యాకెట్ మనీ ఇవ్వడం లేదని ఇంటర్ డిగ్రీ బిఈడి విద్యార్థులకు చదువుకోడానికి ప్రభుత్వం ఇవ్వాలని బుక్స్ మెటీరియల్ ట్యూషన్ ఒక లెక్చరేరు నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎం ఎస్ బాయ్స్ విద్యార్థులు ప్రైవేట్ బిల్డింగ్ లో ఉంటూ భోజనం తప్ప విద్యార్థులకు చదువుకోడానికి బుక్స్ మెటీరియల్ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా విద్యార్థులకు హాస్టల్ చుట్టూ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మహిళ హాస్టల్ లో మంచినీటి ఆర్వో మిషన్ రిపేర్ చేయడానికి డబ్బులు లేక మూలకు వద్దాదని దని వెంటనే రిపేరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .మహిళా విద్యార్థులకు బాత్రూమ్స్ లాత్రం కు డోర్లు నామవాత్రంగా ఉన్నాయని, కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కేవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమగళ్ళ సత్యనారాయణ, జిల్లా నాయకులు శివ రామ్ ,విద్యార్థులు సాయి లక్ష్మణ్ ,ఆంజనేయులు, సతీష్, శివ, హనుమంతు, శివశంకర్ ,లోకేష్,ఉదయ్ కుమార్ ,మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలలో సేవా దృక్పథాన్ని అలవర్చాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పుట్టినరోజు సందర్భంగా అనవసరంగా డబ్బులు ఖర్చు చేయడం, ఆడంబరాలకు పోవడం తప్పని పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లల మధ్య పుట్టినరోజు సంబరాలు చేసుకోవడం వల్ల వారిలో సేవా దృక్పథాన్ని అలవర్చిన వారమవుతారని కవి రచయిత డాక్టర్ గాదరి చంద్రశేఖర్ దంపతులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జ్ఞానేశ్వర వాసల్య మందిర్ లో తమ కుమారుడైన సాయికుమార్ జన్మదిన వేడుకలను జరుపు ఉన్నట్లు ఆయన తెలిపారు.సోమవారం వాత్సల్య మందిర్ లో జ్ఞానేశ్వర మందిర్ అనాథ పిల్లల ఆశ్రమంలో కుమారుని జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవి, రచయిత డాక్టర్ గాదరి చంద్రశేఖర్, సతీమణి గాదరి లింగమ్మ దంపతులు మాట్లాడుతూ గాయని లింగమ్మ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని,అన్ని దానాల కన్నా అన్నదానమే గొప్ప అని నమ్మిన. ఆశ్రమంలో పిల్లలకు, భోజన ఏర్పాట్లు, టిఫిన్ బాక్సులు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంతోమంది నిరుపేదలు తిండి లేక అలమటిస్తున్నారు అలాంటి కుటుంబాలకు మనకు తోచినంతగా ఏదో విధంగా సహాయపడాలి వారు అన్నారు. ఇప్పుడు ఉన్న యువత ఆడంబరాలకు పోయి అప్పులపాలై గోసపడుతున్నారని వారు అన్నారు. దావతుల పేరు మీద తాగుడకు మటన్ చికెన్ లకు డబ్బులను వెచ్చించి అప్పులపాలు కావద్దని జల్సాగా ఖర్చు చేసి కుటుంబాలు రోడ్డుపాలు కావద్దని ఉద్దేశంతోనే ఇట్టి మంచి కార్యక్రమాన్ని పదిమందికి ఆదర్శప్రాయంగా ఉండాలని ఇలా చేశామని వారు తెలిపారు. ఆ చిన్నారులతో కొంత కాలం గడిపి వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఇదేవిధంగా అందరూ ముందుకు వచ్చి ఆడంబరాలకు పోకుండా ఒక మంచి సేవా దృక్పథాన్ని చిన్నారులకు నేర్పాలని వారు కోరారు. ఇక్కడ పనిచేస్తున్న వారు కూడా పిల్లల్లో స్నేహ భావం, ప్రేమ వాసల్యాన్ని నేర్పించాలని వారు కోరారు.



మోడీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ,నిత్యవసర ధరలు తగ్గించాలి

- ఐఎన్టీయూసీ అధ్యక్షులు మహబూబ్ అలీ

నవతెలంగాణ - అచ్చంపేట



డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ఐఎన్టియూసీ తాలుక అధ్యక్షులు మహబూబ్ అలీ డిమాండ్ చేశారు. సోమవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితికి దిగజార్చిన ఘనత బీజేపీకి దక్కిందన్నారు. పార్లమెంటు సమావేశం లో ధరలు తగ్గిస్తూ బిల్లు ఆమోదపరచాలన్నారు. మధ్యతరగతి కుటుంబాలు సాలిసాలని సంపాదన రోజు కూలికి వెళితే రూ.300, రూ.500 మాత్రమే ఇస్తున్నారు. ఇవ్వాళ కూరగాయలు ధరలు , పప్పు, నూనె , చింతపండు కొనలేని పరిస్థితి ఉంది అన్నారు. ఆర్థిక పరిస్థితుల సమస్యల కారణంగా సామాన్య కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నవి, భార్య భర్తల మధ్య గొడవలు ఏర్పడుతున్నాయన్నారు. రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు కందిపప్పు, మంచినూనె, పసుపు, గోధుమలు, గోధుమపిండి, చింతపండు, మొదలగు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని మహబూబ్ ఆలీ డిమాండ్ చేశారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం | జూలై 30, 2024 | www.navatelangana.com

జూరాలకు భారీ వరద .. 46 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- రోజు రోజుకు పెరుగుతున్న వరద నీరు
- ఇన్‌ఫ్లో 3,18 000 , ఔట్ ఫ్లో 3లక్ష 31 వేల 520



నవ తెలంగాణ - ధరూరు

ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో సోమవారం అధికారుల సమాచారం మేరకు.. ఆల్మట్టి నారాయణపూర్ డ్యాంల నుంచి భారీ ఎత్తున జూరాలకు వరద నీరు వచ్చి చేరుతోంది .అలాగే జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్ ఫ్లో 3 లక్ష 18 000 వేల క్యూసెక్కులు రాగా జూరాల ప్రాజెక్టులో 46 గేట్లుఎత్తి 3లక్ష 08 వేల 861 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు.జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూ నిట్ల నుంచి 18వేల 268 క్యూసెక్కుల తీరును పవర్ నుంచి వదులు తు న్నారు. జూరాల ప్రాజెక్టు నీటిమట్టం 318. 516 ఉండగా బరగనీరు కింది కి వెళ్లడంతో ప్రస్తుతం నీటి నిల్వ 316.770 ప్రస్తుతం కొనసాగుతోంది. 4.340 టీఎంసీల వాటర్ ఉంచుకొని దిగువ ప్రాంతానికి నెట్టెంపాడుకు 750 బీమా వన్ 1300 , లెఫ్ట్ బీమా2 లిఫ్టు 750 లెఫ్టు కెనాల్‌కు 820, రైట్ కెనాలకు 658 క్యూసెక్కుల నీటిని కెనాలకు వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద దిగువ ప్రాంతానికి ఒక్క3 లక్ష 31 వేల 520క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

జూరాలకు పెద్దఎత్తున సందర్శకుల తాకిడి..

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించేందుకు వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు జూరాలకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దీంతో ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి భారీ ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో 46 గేట్లు ఎత్తారు. భారీ ఎత్తున ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి తిలకిస్తున్నారు. జూరాల డ్యామ్ పై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ



నవ తెలంగాణ - ధన్వాడ

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీల్లో గురుకులం విద్యార్థి కిషన్ నాయక్ ప్రతిభ కనబర్చినట్లు నెట్బాల్ అకాడమీ కోచ్ డాక్టర్ రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 వరకు హర్యానా రాష్ట్రంలోని శ్రీ బాలాజీ సీనియర్ సెక్టార్ స్కూల్ ఖరక్ భవానీలో జరిగిన 42వ సీనియర్ మహిళల, పురుషుల జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీల్లో కొండాపూర్ గిరిజన గురుకులంలో నెట్‌బాల్ అకాడమీలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివి నెట్ బాల్ క్రీడలో తర్ఫీదు తీసుకుని ప్రస్తుతం గిరిజన ఐఐటీ జూనియర్ కాలేజ్ రాజేంద్రనగర్‌లో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న కిషన్‌నాయక్ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిత్యం వహించినట్లు తెలిపారు. తెలంగాణ జట్టుకు సిల్వర్ మెడల్ (రజత పతకం) రావడంలో కీలక భూమిక ప్రదర్శించారని తెలిపారు. క్రీడాకారుడి ప్రతిభ పట్ల గురుకులం ఓఎస్ డీ రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్, ప్రిన్సిపాల్ నెట్‌బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం హర్షం వ్యక్తం చేశారు.

కుమారుడిని తల్లిదండ్రులకు అప్పగింత



నవతెలంగాణ - ధరూర్ /గట్టు

తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుంచి వెళ్లిపోయిన యువకుడిని కేటీ దొడ్డి పోలీసులు పట్టుకొని తల్లిదండ్రులకు అప్ప గించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని మల్లాపూర్ తండాకు చెందిన విజయ్(17) చెడువ్యసనాలకు అల వాటు పడడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఆదివారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంటానని ఆ యువకుడు ఇంట్లో నుంచి వెళ్లిపో యినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్నా తల్లిదండ్రులు అదే రోజు రాత్రి 100 కి ఫోన్ చేయగా వెంటనే పోలీస్ స్టేషన్ హెడ్ కాని స్టేబుల్ రంజిత్ కుమార్,హోంగార్డు శ్రీనివాసులు ఇద్దరు గాలించి ఆ యువ కుడిని పట్టుకొని సోమవారం తల్లిదండ్రులను అప్పగించినట్లు ఎస్ఐ తెలి పారు. దీంతో పోలీసు అధికారులకుయువకుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలకు, బాలికలు, యువతులు, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేస్తే తప్పకుండ సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

బడ్జెట్ కేటాయింపులో అన్యాయం : డీఎస్‌పీ

నవ తెలంగాణ - మక్తల్



బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్యం , ఉపాధి రంగాలకు తీవ్ర అన్యాయం చేసిందని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) జిల్లా నాయ కులు అడ్వకేట్ దశరథ్ కుమార్ విమర్శించారు. సోమవారం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లా డుతూ విద్య , వైద్యం ఆరోగ్యంపై బడ్జెట్ కేటాయిం చడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలకు విద్య , ఆరోగ్యంపై ఎన్నో సౌకర్యాలు కల్పిస్తా మన్న ప్రభుత్వం బడ్జెట్ కేటా యింపులో ఎందుకు నిర్లక్ష్యం వహించిందని ప్రశ్నించారు. కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం పాము కాటుకు మందులు లేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రా మీణ నియోజవర్గ మండల స్థాయిలో ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్లో కనీసం సౌక ర్యాలు కరువయ్యాయన్నారు. బడ్జెట్‌లో విద్యకు పూర్తి స్థాయిలో నిదులు కేటాయించ కపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే తరహాలో ప్రభుత్వం కొన సా గిస్తే పెద్దఎత్తున ఉద్యమి స్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయ కులు గు వ్వలి శివరాజ్ , కర్నే బాల రాజ్, డేవిడ్ , గోపా లక్ష్మష్ణ, వేణు , సమస్త పురం కృష్ణ , ఈశ్వర్ పాల్గొన్నారు.

బీఎస్పీ సోషల్ మీడియా ..
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా దాసరి అశోక్



నవ తెలంగాణ - మరికల్

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నారాయణ పేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా మరికల్ మండలం, ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన దాసరి అశోక్‌ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలి : ఎస్ఎఫ్ఐ

జోగులాంబ గద్వాల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కన్వీనర్ జీ. శివకుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వీటిలో 40 శాతానికి పైగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు అందజేయలేదని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అధికంగా ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహి స్తున్నామని చెప్తున్న పాలకులు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయడంలో శ్రద్ధ చూయించాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇంకా పాఠ్య పుస్తకాలు అందజేయకపోవడం సరికాదన్నారు. పాఠ్య పుస్తకాలు లేకుండా విద్యార్థులు చదువులు ఎలా ముందుకు సాగుతాయని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలల్లో 1500 మంది విద్యార్థులు చదువుతున్న ఒక పీడీ కూడా లేరని , తక్షణమే పీడీని నియమించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. మిగతా ఐదు మండలాల్లో నూతన జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, జూని యర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

ఎన్నాళ్లీ.. పాట్లు

- గుంతలమయంగా రోడ్డు
- ఇప్పటివరకు బస్సు సౌకర్యం కరువు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు, వాహనదారులు
- పాలకులు స్పందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

నవ తెలంగాణ - ఊట్కూర్

రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న తప్పని పరిస్థితిలో చేసేదేమీ లేక రోడ్డుపై విద్యార్థులు, ద్విచక్ర వాహనాల దారులు వాహనదారులు వెళ్లే పరిస్థితి నెలకొన్నది. వర్షాకాలం వస్తే చాలు మట్టి రోడ్డు ఉండడంతో బురజమయంగా మారి గుంతలు ఉన్న దగ్గర వర్షం నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, పాదచారులు, నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయం పాలకులకు తెలిసిన ఇప్పటివరకు తమ గ్రామ రోడ్డు బీటీ రోడ్డుగా మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో దాదాపు 110 కుటుంబాలు ఉంటున్నాయి. మల్లేపల్లి గ్రామం నుంచి నాగిరెడ్డిపల్లి గ్రామానికి దాదాపు మూడు కిలోమీటర్లు దూరం ఉంది. ఒక కిలోమీటర్ వరకు రోడ్డు సీసీ రోడ్ ఉండడంతో మరో రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు ఉంది. దీంతో గుంతలుగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం రెండు కిలోమీటర్లు దూరం వరకు ఇబ్బందికరంగా రోడ్డుపై వెళ్లే పరిస్థితి నెలకొన్నది. సంవత్సరాల తరబడి గ్రామ ప్రధాన రహదారి మట్టి రోడ్డు ఉండడంతో గ్రామానికి వాహనదారులు రావాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గతంలో గ్రామానికి వచ్చిన పాలకులకు తమ గ్రామ రోడ్డు పరిస్థితిని వివరించిన ఫలితం శూన్యం. ప్రస్తుత పాలకులకు రోడ్డు సమస్య గురించి తెలిపిన ఇప్పటివరకు తమ గ్రామ మట్టి రోడ్డు బీటీ రోడ్డుగా మారడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ గ్రామానికి బీటీ రోడ్డుగా మారుతోందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాకాలంలో మరింత ఇబ్బంది..

వర్షాకాలంలో రోడ్డుపై వర్షపు నిల్వ ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఐదు నిమిషాల్లో వెళ్లే దారిని దాదాపు 15 నిమిషాలు అవుతుందని దీనికి కారణం రోడ్డు బాగా లేకపోవటమే అని గ్రామస్తులు అంటున్నారు. మరోపక్క రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదవశాత్తు కిందపడి పలు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



గ్రామానికి బస్సు సౌకర్యం కరువు..

గ్రామానికి రోడ్ సౌకర్యం లేకపోవడంతో ఆర్టీసీ బస్సు కరువైపోయింది. తమ గ్రామానికి ఇప్పటివరకు బస్సు రావడం లేదని దీంతో గ్రామస్తులు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించి ప్రయాణం చేసే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఉన్నత చదువుల నిమిత్తం మక్తల్ నారాయణపేట వెళ్లే విద్యార్థులు గ్రామానికి సౌకర్యం లేకపోవడంతో దాదాపు 5 కిలోమీటర్లు నడుచుకుని వెళ్లి మల్లెపల్లి గేట్ చేరుకొని బస్సులో ప్రయాణించే పరిస్థితి దాపురించిందని విద్యార్థులు, గ్రామస్తులు పేర్కొంటున్నారు. మరి కొంతమంది విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు ద్విచక్ర వాహనంపై తీసుకుని వెళ్లే పరిస్థితి. మరి కొంతమంది విద్యార్థులు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

బీటీరోడ్డుగా మార్చాలి..

బీటీ రోడ్డుగా మార్చడంతో పాటు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంవత్సరాల తరబడి సమస్య పరిష్కారం కావటం లేదని ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మహిళల రక్షణే షీ టీమ్ లక్ష్యం : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

మహిళలు, యువతులు, బాలికల రక్షణే షీ టీమ్ లక్ష్యం అని, ఏ విధమైన వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థి నులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహ హింసకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల వద్ద, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. వేధింపులకు గురిచేసిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



వికారాబాద్ - క్రిష్ణ రైల్వే లైన్‌పై సీఎం సమీక్ష

మక్తల్ : అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్ పై రైల్వేశాఖ చీఫ్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యన్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, పర్ణికా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి సీఎంతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఏర్పాటు చేయనున్న రైల్వే లైన్‌ను రూ.3500 కోట్లతో 145కి.మీ ఏర్పాటుకు.. రైల్వే లైన్ రూట్ మ్యాప్ పై సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. రైల్వే లైన్ కు సంబంధించిన పనుల ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలి

- హెడ్ కానిస్టేబుల్ బాల్‌రామ్

నవ తెలంగాణ - మక్తల్

విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలని హెడ్ కానిస్టేబుల్ బాల్‌రామ్ సూచించారు. సోమవారం మక్తల్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ కుంట రోడ్‌లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మక్తల్ పోలీసులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సెల్ఫోన్ వినియోగంతో ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుపై శ్రద్ధ పెట్టి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. చదువు ఒక్కటే మన జీవితాలను మారుస్తుందని, బాగా చదువుకొని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని, ఏదో ఒక క్రీడపై ఆసక్తి కలిగి ఉండి క్రీడలు ఆడటంతో శారీరకంగా, మానసికంగా దృఢంగా తయార వుతారన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు మనోహర్, భాను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మక్తల్

ముదిరాజ్‌ల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ ప్రభు త్వం రాష్ట్ర చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభివృద్ధికి రాష్ట్ర ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ పార్లమెంట్ కాంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, జిల్లా ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, మాత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు ఎ. కాంత్ కుమార్ ముది రాజ్ , మాజీ జిల్లా మాత్స్య శాఖ చీఫ్ ప్రమోటార్ కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటిలో మునిగి కాడెద్దులు మృతి

- బాధిత రైతుకు పరామర్శ
- పదివేల ఆర్థికసాయం

నవ తెలంగాణ - నర్వ

చెరువులో నీళ్ల తాగడానికి వెళ్లిన కాడెద్దులు నీట మునిగి మృతి చెందిన ఘటన నర్వ మండల పరిధిలోని రాంపూర్‌లో చోటు చేసుకుంది. సోమవారం లంకాల గ్రామానికి చెందిన రైతు సంజీవరెడ్డి పొలం పనులు ముగించుకుని నీటిని తాగేందుకు చెరువులోకి తీసుకువెళ్లాడు. అంతలోనే ఎద్దులు నీటిలోకి జారీ మునిగి పోయాయి. గమనించిన రైతు ఎంత ప్రయత్నించినా ఫలితం శూన్యం. జీవనాధారమైన కాడెద్దులు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ చెరువు దగ్గరకు చేరుకొని రైతును ఓదార్చి తక్షణ సహాయంగా పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయంపై మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీవాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



రైతు ఆత్మహత్య

నవ తెలంగాణ - గట్టు


ఫైల్ ఫోటో

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గట్టు ఎస్సై కేటీ మల్లేష్ కథనం ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నదమ్ముల బాగా పరిష్కారం వల్ల మనస్థాపానికి గురై కుమ్మరి ఆనంద్ (25)ఆదివారం రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ స భ్యులు గమనించి చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. తల్లి శరణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కుమ్మరిఆనంద్‌కు భార్యతో పాటు పిల్లలు ఉన్నారు.

చాగదోణలో పశు వైద్య శిబిరం

నవ తెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోణ గ్రామంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐ వీడీపీలో భాగంగా, ఎల్ టీ ఐ మినీంద్ర సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవానం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 293 పశువులకు వాక్సినేషన్ , అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శంకరం , వేటేరినరీ అసిస్టెంట్స్, పృథ్వీ రావు, కనకరాజు, అటెండర్ ఖాజా, గోపాల మిత్రలు గంగాధర్, నాయుడు, భవిష్య భారత్ సిబ్బంది డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు రాజారాం, లైవ్లిహుడ్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, హరి కృష్ణ రైతులు పాల్గొన్నారు.

